


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కొండబిట్రగుంటలో గరుడ సేవ



**బిట్రగుంట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం బాద్రపద మాస పౌర్ణమి గరుడ సేవ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కొండబిట్రగుంటలో టిటిడి తరహాలో ప్రతి మాసంలో పౌర్ణమి రోజున స్వామి వారికి గరుడ సేవ ఉత్సవం నిర్వహిస్తుండటం తెలిసిందే. ఉత్సవానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌సిటీస్ కంపెనీ అధినేత కొండరాజు సుబ్బరాజు దంపతులు వ్యవహరించారు. ఈ ఉత్సవంలో కొండబిట్రగుంట, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరై శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ పర్యవేక్షణలో ఈ ఉత్సవం నిర్వహించారు.

## ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు తీసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** నగర వ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ అంశం పై కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మౌలిక వసతులపై తీసుకోవాల్సిన చర్యలను నివేదించాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాలు, ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అయ్యే రహదారిపై సెంట్రెల్ లైటింగ్ నిర్వహణ, ప్రధాన మర్గాలు, కూడళ్ళలో లైటింగ్ మెరుగుదల అంశాల పై చర్చించారు. వాహన చోదకులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలిపేటా అవగాహన కల్పించాలని కోరారు. నగర వ్యాప్తంగా సిసి టివి కెమెరాలు ఏర్పాటును పెంచి, పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, 4వ నగర సి.ఐ రోశయ్య, ఔత్ ట్రాఫిక్ సి.ఐ వెంకటేశ్వర్లు, నార్త్ ట్రాఫిక్ సి.ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

## వైసిపి నేతలతో సుదీర్ఘ చర్చలు జరిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన నివాసంలో బుధవారం వైసిపి నేతలతో సుదీర్ఘంగా ముచ్చటించారు. కావలిలో జరుగుతున్న పరిణా మాలపై వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా వుండాలన్నారు. కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్‌గా జగనన్న తనను నియమించారని, జిల్లా అధ్యక్షులుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నియమించినట్లు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, మాజీ ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, మండలి వెంకట కృష్ణారావు, నాగేశ్వరమ్మ, పరుసు మాల్యాద్రి, నాగన్నగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ కందుల శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, తదితర వైసిపి నేతలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను నగరపాలక సంస్థ దృష్టికి తీసుకురావాలని



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర స్థానిక సమస్యలను కార్పొరేషన్ కార్యాలయం దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పై సమస్యల కొరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు ప్రత్యేక విభాగామును ఏర్పాటు చేసియున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 9494018118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 అండ్ 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు సమస్యలను తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

## నెల్లూరు పార్లమెంట్ ఇన్చార్జిగా ఆదాల



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్‌గా మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారికంగా నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం అనంతరం నియామకాన్ని ప్రకటించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించడం పట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదాల అభిమానులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు ఎంపి నియోజకవర్గం ఇన్చార్జిగా తనకు భాద్యతలు అప్పగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాని, జిల్లాలో వైసిపి పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డ పేర్కొన్నారు.

## వైసిపి నెల్లూరు నగర ఇంచార్జి బాధ్యతలు చంద్రశేఖర్ రెడ్డికి అప్పగించిన జగన్



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** తాడేపల్లిలో వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇతర జిల్లా ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. గత సంవత్సరం నుంచి చంద్రశేఖర్ రెడ్డికి ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగించి పని చేయించారు. ప్రధానంగా ఎమ్మెల్సీ బాధ్యతలతో పాటు వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకునిగా నియమించారు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షునిగా, నెల్లూరు నగర నియోజకవర్గ అబ్జర్వర్‌గా ప్రభుత్వ ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ప్రస్తుతం నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జిగా చంద్రశేఖర్ రెడ్డి మీద ఉన్న అపార నమ్మకంతో జగన్మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగిస్తున్నప్పటికీ పార్టీ అవసరాల దృష్ట్యా అన్నింటిని ఓర్పుగా చంద్రశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి పని చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని అందరూ అభినందించారు.

## వైసిపి జిల్లా అధ్యక్షుడిగా కాకాని



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** తాడేపల్లిలో వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి జాతీయ అధ్యక్షుడు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో నెల్లూరు జిల్లా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని నియమించారు. ఎన్నో ఏళ్లగా వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం పార్టీలో పెద్దలందరితో కలుపుకుపోయే జిల్లాపై అన్ని విధాల ప్రజల పక్షాన పోరాడుతాడనే పేరున కాకాని గోవర్ధన్ రెడ్డికి మరోసారి వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్ష పదవి వరించింది.

## కావలిలో మూడున్నర కిలోల గంజాయి పట్టివేత

**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట జగనన్న లేఅవుట్‌లో నిర్మాణంలో వున్న ఒక నివాసంలో మూడున్నర కిలోల గంజాయిని కావలి రూరల్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గంజాయి వుందన్న సమాచారం తెలుసుకుని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డిలు పోలీస్ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో డిప్యూటీ తహశీల్దార్ ఉగ్రరాజ్, విఆర్వో అశోక్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. కావలిలో గంజాయి విపరీతంగా అమ్మకాలు సాగుతున్నాయని వీటిని పూర్తి స్థాయిలో పోలీసులు అరికట్టలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని 2023 '- 24కు గాను ప్రకటించిన వివిధ అవార్డులకు అర్హులైన పర్యాటక సంబంధిత రంగాల నుండి దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాధికార సంస్థ వారు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా టూరిజం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగానే మొత్తం 38 విభాగాల నుండి 41 అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చుని చెప్పారు. దరఖాస్తులను ఏపీ టూరిజం వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసిన వాటిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటో నగర్, విజయవాడలో ఈ నెల 22వ తేది లోపు అందజేయాలని కోరారు. ఈ నెల 27న అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

## దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**వెంకటాచలం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి సేవలను జిల్లాలోనే ప్రతి దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపు నిచ్చారు. మండల పరిదిలో చవటపాళెం పంచాయతీ పరిదిలోని ఉన్న దివ్యాంగుల నైపుణ్య అబివృద్ధి పునరావాస కల్పన సాదికారత సమ్మిళత ప్రాంతీయ కేంద్రాన్ని (సిఆర్‌సి) సెంటర్‌ను కలెక్టర్ ఆనంద్ బుదవారం పరిశీలంచారు. ఒకేషనల్, ట్రైనింగ్, డేటా, ఎంట్రీ, టైలరింగ్, వంటి కోర్సులకు శిక్షణ పోందుతున్న దివ్యాంగులతో మమేకమయ్యారు. వర్చువల్ రియాలీటి, స్పిచ్, దెరఫీ, ఆడియోధెరఫీ, స్పెషల్, ఎడ్యుకేషన్, పిజియోధెరఫీ, హైడ్రాలజీ, తదితర శిక్షణ కేంద్రాలను పరిశీలించి శిక్షణ తీరును అడిగి తెలుచుకున్నారు. కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో అత్యాధునిక వసతులతో వికలాంగుల నైపుణ్యాన్ని అబివృద్ధి చేసుకునే అవకాశం ఉన్న కేంద్రాన్ని దివ్యాంగులందరు సద్వినియోగం చేసుకోవలన్నారు. దివ్యాంగులు ఉన్న నైపుణ్యాన్ని వెళికితీసి ప్రోత్సహించాలని అదికారులకు సూచించారు. వృతి నైపుణ్య కోర్సు నేర్పించేందుకు అదికారులు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఈ కేంద్రానికి బస్సు సౌకర్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనట్లు తెలిపారు. ఈకార్యక్రములో వికలాంగుల సంక్షేమా శాఖ ఎడి వినయ్‌కుమార్, ఇన్‌చార్జ్ డైరక్టర్ రామాంజులు, తహశీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గోన్నారు.

## 254 మంది బిడ్డల బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** 2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ నాటి మంత్రివర్యులు పొంగూరు నారాయణ, మేయర్ అబ్దుల్ అజీజ్ మంచి ఆలోచన చేసి ఈ ముస్లీం మైనారిటీ, దళితుల, గిరిజనులు గురుకుల పాఠశాల కోసం 15 కోట్లు నిధులు మంజూరు చేసారు. బహుతరాల భవిష్యత్తు కోసం వారు చేసిన ఆలోచన ఎంతో గొప్పదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. 254 మంది బిడ్డలకు బెడ్స్ కోసం నా స్నేహితుడు సమాధి సతీష్ కుమార్ యాదవ్ తనవంతుగా లక్ష రూపాయిలు ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందించారు. కనీస సౌకర్యాలకు నేను కూడా నా వంతుగా లక్ష రూపాయిలు ఇస్తున్నా, 19వ డివిజన్ కార్పొరేటర్ నూకరాజు జ్యోతి ప్రియ, 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తనవంతుగా 20 ఫ్యాన్లను అందిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బత్తల కృష్ణ 30 ఫ్యాన్లను అందిస్తున్నారు. ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాల పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే మరో 10 కోట్లు నిదులు అవసరం. దానికి కూడా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా అని తెలిపారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31 డివిజన్, అక్కచెరువుపాడులో ముస్లీం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల, పాఠశాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిదర్ రెడ్డి సందర్శించారు. నాడు నారా లోకేష్ ప్రజాగళం పాదయాత్రకు వస్తే బహిరంగంగా చెప్పినమాట తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో తాత్కాలిక పనులు పూర్తి చేసి ముస్లీం మైనారిటీ, దళితుల, గిరిజనుల పిల్లలు ఆటో నగర్ షెడ్లలో ఇబ్బందులు పడకుండా ఇక్కడికి మారుస్తానని మాట చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి నారా లోకేష్ 254 మంది పిల్లలను కొత్త భవనంలోని మార్చారు. ఈ కార్యక్రమంలో 30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్న కాంగ్రెస్



**నెల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త - వైద్యం** కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తోందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు ఆరోపించారు. బుధవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన వ్యక్తిగా నరేంద్రమోదీ బీజేపీ పార్టీలో అంచలంచలుగా ఎదిగాడని, కాంగ్రెస్ పార్టీ అనేది కుటుంబ పాలన పార్టీ అని, ప్రధాని నరేంద్రమోదీ మంత్రి వర్గంలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలేనని, 140 కోట్ల మంది ఆయన కుటుంబ సభ్యులే అని అనుకొని, తనకంటూ కుటుంబం లేదని, తన తల్లి చనిపోయిన రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశానికి పని చేశాడని, తన రాజకీయ జీవితంలో నాడు ముఖ్యమంత్రిగా నేడు ప్రధానమంత్రిగా, ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా చేసిన ఏకైక వ్యక్తి మోడీనే అని కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాష్ట్రంలో చూసినా బాంబు పేలుళ్ళ, టెర్రరిస్టులు, ఉగ్ర వాదులు హెచ్చుమీరే పరిస్థితి ఇవాళ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో టెర్రరిస్టులను ఉగ్రవాదుల్ని, ఉక్కు పిడికిలితో అణిచి వేయడం జరిగిందని, దేశంలో ప్రజలకురక్షణ కల్పించిన వ్యక్తి నరేంద్ర మోడీ అని, కరోనా సమయంలో మన దేశ ప్రజలను కాపాడటమే కాక మిగతా 60దేశాలకు కరోనా వ్యాక్సిన్ ఎగుమతి చేసి వారి ప్రాణాలు కూడా కాపాడిన ఘనత నరేంద్ర మోదీ అని అన్నారు. గత పాలనలో ఆయుధాలను దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి నేటి పాలనలో ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామంటే అది ఒక నరేంద్రమోదీ పాలనకే సాధ్యం అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కులాలకు, మతాలకు , పార్టీలకు అతీతంగా ఎవరైతే అర్హులు అవుతారో వారికి ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా కాశ్మీర్‌కి శాశ్వత పరిష్కారం చేశారని, ఇందిరాగాంధీ , రాజీవ్ గాంధీ, రిజర్వేషన్స్‌ని పూర్తిగా వ్యతిరేకించారని, కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి కుర్చీ కోసం మజిలీస్ పార్టీతో ఎంఐ ఎంతో కేరళలో ముస్లిం లీగ్‌తో టెర్రరిస్టులతో చేతులు కలిపింది ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందిగట్ల రాజేశ్వరి, నమామిగంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శులు చిలుకా ప్రవీణ్ కుమార్, కాసా సీనయ్య, బీజేవైఎం అధ్యక్షులు అశోక్ నాయుడు, మండల అధ్యక్షుడు మల్లి రవి, బండారు సురేష్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్స్ ముని సురేష్, పిడుగు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ కలిసిన మాలేపాటి



**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రాంబాబును మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం కలిశారు. ఆయనను దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం మాలేపాటి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రలు మాట్లాడారు. కావలి నియోజకవర్గ పరిస్థితులపై ఆయనతో చర్చించారు. కావలి దేశంలో జరుగుతున్న పరిణామాలపై ఏకరవు పెట్టారు. వారితో పాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్‌లు వున్నారు.

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన మాలేపాటి...**




రాష్ట్ర మైన్స్, జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖా మాత్యులు కొల్లు రవీంద్రను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్రలు కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. విజయవాడలోని మంత్రి కొల్లు నివాసంలో కలిసి కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆయనకు తెలియజేశారు. మాలేపాటిని మంత్రి ఆప్యాయంగా పలకరించి సావదానంగా విన్నారు. టిడిపి నాయకులు కంచర్లకృష్ణ, వై.గోపీచంద్ పాల్గొన్నారు.

## మహా పూర్ణాహుతితో ముగిసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలు

### శేషవాహనంపై స్వామి వారికి క్షేత్రోత్సవం



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు18ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలుబుధవారం మహాపూర్ణాహుతితో ముగిసాయి. ఉదయం స్వామి వారికి చతుస్థానార్చన, వేద, దివ్య ప్రబంధ పారాయణాలు, విశేష హోమాలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శేషవాహనంపై వుంచి కోనలోనిమాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. శ్రీ ఆదిలక్ష్మీ, శ్రీ చెంచులక్ష్మీ సమేత, పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి పాలు, పెరుగు, తేనె. నెయ్యి, పంచదార, కొబ్బరనీళ్ళు, పసుపు, చందనంలత ో స్నపన తిరుమంజనం (అభిషేకం), నిర్వహించారు. స్వామి వారికి ప్రాయశ్చిత హోమం నిర్వహించి వేదపండితులు వేదమంత్రాలతో మాహా పూర్ణాహుతిని హోమగుండంలో సమర్పించారు. తదుపరి మహా కుంభ ప్రోక్షణ నిర్వహించారు. స్వామి వారి పవిత్రోత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కె. విజయ సాగర్ బాబు, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణలు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక



స్వాములు శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి, వర్ధన్ స్వామి, వినోధ్ స్వామి, వేదపండితులు, ఉభయకర్తలు, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## నష్టపరిహారం అందించడంలో కొత్త చరిత్ర : దేశానికే రోల్ మోడల్‌గా బాబు నిర్ణయాలు

**నెల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త - వైద్యం** వరద బాధితులకు నష్టపరిహారం అందించడంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక చరిత్ర సృష్టించాడని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని సోమిరెడ్డి అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా రికార్డు స్థాయిలో పరిహారం ప్రకటించారని వివరించారు. నీట మునిగిన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ కు రూ.25వేలు, ఫస్ట్ ఫ్లోర్ అయితే రూ.10వేలు, కిరాణా షాపులకు రూ.25వేలు, ఎంఎస్ఎంఈలకు టర్నోవర్‌ను బట్టి రూ.50వేలు నుంచి రూ.లక్ష ఆవులు, గేదెలకు రూ.50వేలు, ఎద్దుకు రూ.40 వేలు, దూడలకు రూ.25వేలు చెల్లించబోతున్నారని మేకలు, గొర్రెలకు కూడా రూ.7500 చొప్పున చెల్లించాలని నిర్ణయించడం ఒక చరిత్ర అన్నారు. పత్తి, వేరుశనగ, ధాన్యం, చెరకు పంటలకు హెక్టారుకు రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అరటి, పసుపు, మిరప, జామ పంటలకు హెక్టారుకు రూ.35వేలు, తమలపాకుకు రూ.70వేలు ఇవ్వబోతున్నారని తెలియజేశారు.



చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బాధితులను ఆదుకోలేదని సోమిరెడ్డి అన్నారు. నిత్యం ప్రభుత్వంపై నోర్లు పారేసుకునే వాళ్లు కూడా ఈ స్థాయిలో పరిహారం చెల్లింపును చూసి ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. గతంలో వరదలు వస్తే బాధితులు ముఖం కూడా చూడడానికి అప్పటి పాలకులకు ఇష్టం లేకపోవడాన్ని మనం చూశామని ఆయన గుర్తు చేశారు. విజయవాడలో వరదలకు కారణమైన బుడమేరు ప్రక్షాళనకు ఆపరేషన్ చేపట్టబోతున్నాడని తెలిపారు. వరద కాలువ కెపాసిటిని 10వేల క్యూసెక్కుల నుంచి 70 వేల క్యూసెక్కులకు పెంచాలని గతంలో నిర్ణయించిన విషయం కూడా తెలియకుండా రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించాడని మండిపడ్డాడు.

## పశు ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన



**ముత్తుకూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని నేలటూరు పాలెంలో బుధవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన లభించింది. హీఫర్ ఇంటర్నేషనల్, ఎస్ ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో ఈ పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు, మినరల్ మిక్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేసారు. మొత్తం 48 మంది రైతులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిధులు, గ్రామ పెద్దలు, పశుసంర్ధక శాఖ అధికారులు సహాయ సంచాలకులు నిర్మల, పశువుల డాక్టర్లు గోవర్ధన్, రాజ్యలక్ష్మి, సరిత, డా. శివశంకర్ రెడ్డి, ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అధికారులు నాగేశ్వర రావు, రూపేష్, మూర్తి, హైఫర్ ఇంటర్నేషనల్ అధికారులు డా. శ్యామ్ కట్ట, డా. గణేష్, లోకనాథ్, ఇమ్రాన్, నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరం నందు పెద్ద పశువులు 232, సన్న జీవాలు 68, కోళ్ల 342, కుక్కలు 8 వాటికి ఉచితంగా మందులు అందజేశారు.

## అక్రమ ఇసుక ఘనుడు మాజీ మంత్రి కాకాణి టిడిపి నాయకులు



**పొదలకూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండలంలోని విరువూరు ఇసుక రీచ్‌లో 2022 – 23 అక్రమ ఇసుక మాజీ మంత్రి కాకాణి కనుసనల్లోనే జరిగిందని కాకాణే అక్రమ ఇసుక ఘనుడని టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు విమర్శించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబు మాట్లాడుతూ ఒక్క 1.85 మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా మాజీ మంత్రి కాకాణి కనుసన్నలో విరువూరు ఇసుక రీచ్ నుంచి తరలించారన్నారు. దీనికి సంబంధించి మైనింగ్ ఏసీబీ అధికారులు అక్రమ ఇసుక తవ్వకాల్లో జరిపిన విచారణలో భాగంగా ప్రభుత్వానికి నివేదించారని ఇందులో విరువూరు ఇసుక రీచ్‌కి సంబంధించి రూ. 37 కోట్లు పెనాల్టీ విధించిందన్నారు. రోజు ప్రెస్ మీట్‌లు పెట్టి శ్రీరంగనీతులు చెప్పే మాజీ మంత్రి కాకాణి దీనికి సమాధానం ఏమి చెప్తారన్నారు. ఒక్క ఏడాదిలోనే లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను బొక్కేసిన మాజీ మంత్రి అతని అ అనుచరులు 2019 నుంచి ఎంత బొక్కేసి ఉంటారో అని విమర్శించారు. అతని ఇసుక దోపిడి బయటపడకుండా ఉండే అందుకే సూరాయిపాలెం ఇసుక రీచ్ ప్రారంభం కాకముందే వందల కోట్ల దోపిడి అంటూ కాకాణి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి బాడీ లాంగ్వేజ్, శరీర ఆకృతిని గురించి కాకాణి నీచంగా తన స్థాయిని దిగజార్చుకునే లాగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో పొదలకూరులో 50 అక్రమ లేఔట్లు వెలిశాయని, వాటికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. తాము వాటిపైన దృష్టి పెట్టి నుడా, పంచాయితీకి వాటి వాటి నుంచి రావాల్సిన మొత్తాలను చెల్లించేలాగా చర్యలు చేపట్టామన్నారు. అంతేగాని కాకాని గోవర్ధన్ రెడ్డి లాగా సొంత ట్యాక్స్‌లు కట్టించుకోలేదన్నారు. కాకానికి గతంలో లాగా డబ్బులు లెక్క పెట్టుకునే అవకాశం లేకపోయేసరికి ఏవేవో మాట్లాడుతున్నారని దియపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, అక్కెం సుధాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, జమీర్, సుధాకర్ నాయుడు, ఖాదర్ భాషా, అలుపూరు శ్రీనివాసులు, కొంగి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో పోషక ఆహార మహోత్సవాలు



**పొదలకూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** పట్టణంలోని సెక్టార్ పరిధిలోని పొదలకూరు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషక ఆహార మహోత్సవాల్లో భాగంగా బుధవారం అన్న ప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల తలులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఆరు నెలలు నిండిన తర్వాత శిశువులకు అదనపు ఆహారం ఇవ్వాలని, అలాగే తృణ ధాన్యములు గురించి వివరించారు. అనంతరం బాలింతల ప్రతి ఇంటికి వెళ్లి రక్తహీనత గురించి వివరిస్తూ, తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం హైమావతి, ఎమ్మెస్ కె. అశ్విని, చందన, అంగన్‌వాడి కార్యకర్తలు, సుమతి, జయమ్మ, కాలేశ్వరి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలి



**వింజమూరు, సెప్టెంబర్18ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలని ఎంపిడిఒ రాజేష్ బాబు తెలిపారు. బుధవారం మండలంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కే నాం ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రవేటు స్థలాల వద్ద , రోడ్డు మార్జిన్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, అనేక కార్యక్రమాలను స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో చేపడుతున్నా మన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మాజీ జడ్పీటిసి సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు దేగా మధు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, స్థానిక సచివాలయ కార్యదర్శి రమాదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ నారాయణ, సచివాలయం కార్యదర్శి నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రాసియాతో మిరపపంటలో మెరుగైన తెగుళ్ల నివారణ

**నెల్లూరు, సెప్టెంబరు18 ప్రభాతవార్త–విద్య :** మిరప పంటల కోసం 98శాతం మంది మిరప రైతులు గ్రాసియాను వినియోగించారని, వారికి గ్రాసియా ఎంతగానో ఉపయోగకరంగా మారిందని గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ బిజినెస్ సీఈఓ ఎకెకే రాజవేలు పేర్కొన్నారు. బుధవారం ఆయనవిలేకరులతో మాట్లాడారు. దక్షినాది మెత్తం మార్కెట్‌మీద 57శాతం మంది 15నుండి 35 రోజుల మద్యలో గ్రాసియాను వినియోగించినట్లు తెలిపారు. ఈ దశలో వాడటం వల తమర పురుగు నుంచి దీర్ఘకాలికంగా నియంత్రణ సాధ్యమౌతుందన్నారు. రైతులకు అత్యంత మేలుచేస్తూ తమ ఉత్పాదన గ్రాసియా ప్రజా దరణ పొందిందన్నారు. కీటకాల నియంత్రణకు మంచి పంట మెత్తం ఆరోగ్యాన్ని గ్రాసియా మెరుగు పరుస్తుందన్నారు. తద్వారా నాణ్యమైన మిరప దిగుబడి దోహదం చేస్తుందన్నారు. నారు దశలో ఈ మందును వాడటం వలన ఆరోగ్యకరమైన నారు లభిస్తుందన్నారు. మిరప సీజన్ సమీపిస్తున్న తరుణంలో చీడపీడలు లేని మిరపకాయలు, మెరుగైన దిగుబడి, పంట ఆరోగ్యం కోసం తమ గ్రాసియాను రైతులు విరివిగా వాడాలని ఆయనకోరారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



సైదాపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన బుధవారం మండలంలోని పంచాయతీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు. ఇందులో భాగంగా సైదాపురం గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

## నేడు బుచ్చిలో కొన్ని ప్రాంతాలలో నీటిసరఫరా నిలిపివేత

**బుచ్చి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని పెద్దూరులోకి పోవు త్రాగునీటిపైపులైన్ మలిదేవి కాలువ వద్ద మరమ్మత్తులకు గురి అయినట్లు నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మరమ్మత్తుల కారణంగా బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని గాంధీనగర్, కోదండరామపురం, రామకృష్ణానగర్, రాఘవరెడ్డికాలనీ, కాశీపాళెం, సావిద, పెద్దూరు, మంగళపాళెం ఏరియాలలోపూర్తిగా నీరు నిలిపి వేయడం జరుగుతుందని ప్రజలు సరిపడా నీటిని నిలువ చేసుకోవాలని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన పొన్నల



**విడవలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ఆయన నివాసంలో బుధవారం నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన పొన్నల కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు పలు అంశాలపై చర్చించుకోవడం జరిగింది.

## క్యాన్సర్ రహిత కోవూరు సాధిద్దాం - టీడీపీ నాయకులు



**కొడవలూరు సెప్టంబరు 18 ప్రభాతవార్త:** కొడవలూరులో ప్రారంభమైన ఉచిత క్యాన్సర్ పరీక్షలు... ప్రతి రోజు వంద మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం.. ప్రాదిమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చు.. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు సద్వినియోగం చేసుకోండి. కర్పొరేట్ ఆసుపత్రులకే పరిమితమైన ఖరీదైన క్యాన్సర్ పరీక్షలను, క్యాన్సర్ రహిత కోవూరు లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా నిర్వహిస్తున్న, విపిఆర్ దంపతుల ఉదారతను కోడవలూరు మండల టీడీపీ నాయకులు కొనియాడేరు. కొడవలూరు మండల ఎంపిడీవో కార్యాలయం ఆవరణంలో బుధవారం నుంచి ప్రారంబమైన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ కార్యక్రమానికి స్థానిక ప్రధమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు మరియు టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కోవూరు నియోజకవర్గంలో ఏఒక్కరు ప్రణాంతక క్యాన్సర్ బారిన పడకూరదన్న లక్ష్యంతో ఉచిత క్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సేవలను ప్రశంసించారు. తిరుపతి స్విమ్స్ హాస్పెటల్‌కు చెందిన క్యాన్సర్ కస్పెషలిస్టులతో నిర్వహించే ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు 35ఏళ్ళు పై బడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ పరిక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. మండలలంలో వారం రోజులు క్యాంప్ ఉంటుందని, మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఇన్‌చార్జ్ ముంగమూరి శ్రీహరిరెడ్డి, ఎంపిడీవో సుబ్రహ్మణ్యం, విద్యుత్‌శాఖ ఎఇ రాములు, మండల అద్యక్షుడు అమరేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌రెడ్డి, కోదూరు సుధకార్‌రెడ్డి, కోదూరు విజయకుమార్‌రెడ్డి, మాగుంట సతీష్‌రెడ్డి, చెముకుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యంవి పురంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**రాపూరు, సెప్టంబరు18ప్రభాతవార్త :** మండలంలోని మునగాల వెంకటాపురం గ్రామంలో బుదవా రం పౌష్టికాహార మాసోత్సవాలను వేపినాపిసెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రంపరిధిలోని గర్భవ తులకు, బాలింతలకు పౌష్టికాహర అవస్య కతను వివరించారు. ప్రతి ఒక్కరు మంచి పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా వుండాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, యశోద, రత్నమ్మ, మాధురీ, తదితరులున్నారు.

## జోరేపల్లిలో స్వచ్ఛతా హీ సేవలో చెట్లు నాటిన డి.వి.ఆర్



**జోరేపల్లి(రాపూరు), సెప్టంబరు18పభాతవార్త :** మండలంలోని జోరేపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో బాగంగా బుదవారం రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి చెట్లను నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవ వేడుకలలో బాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యవరణాన్ని కాలుష్యం కోరల నుండి కాపాడాలని కోరారు. అనంతరం ఆయన సచివాలయం ఆవరణలో, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు టిడిపి నేతలు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది వున్నారు.

## నేడు చెన్నై నగరానికి కండలేరు నుండి నీటి విడుదల



**రాపూరు, సెప్టంబరు18ప్రభాతవార్త :** మండలంలోని తెలుగుగంగ జలాశయం నుండి చెన్నై నగర వాసుల దాహర్తిని తీర్చే నిమిత్తం గురువారంవెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ నీటిని విడుదల చేయనున్నట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. కండలేరుడ్యాం హెడ్ రెగ్యులేటర్ వద్ద గంగ జలాలకు పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 11 గంటలకువెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ నీటిని విడుదల చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుగంగచీప్ ఇంజనీర్ డి.రాంగోపాల్, ఎస్ఇ యం.వి రమణా రెడ్డి, ఈఈ పి.విజయ కుమార్ రెడ్డి, డిఇ యం.విజయరామి రెడ్డి, ఎఇ తిరుమలయ్య ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గోంటారని తెలిపారు.

## కక్షసాధింపుతోనే మేకపాటి గౌతంరెడ్డి పేరు తొలగింపు



**సంగం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సంగం బ్యారేజికి మేకపాటి గౌతంరెడ్డి పేరును తొలగించినందుకు నిరసనగా వైసిపి నాయకులు బ్యారేజి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నియోజకర్గంలోని వైసిపి నాయకులందరు పెద్ద ఎత్తున సంగం బ్యారేజి వద్దకు తరలివచ్చారు. వివాదరహితుడు ,మంత్రిగా చిన్న వయస్సులోనే మనకు దూరమైన దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి పేరును ఆయన గుర్తుగా పెడితే కూటమి ప్రభుత్వం కక్షసాధింపుతో దానిని తొలగించడం అన్యాయమని వారు విమర్శించారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డికి గౌతంరెడ్డి గురించి తెలుసునని అన్నారు. ఇటువంటి పనులు సరికాదని నాయకులు హితవు పలికారు. ఏ ప్రభుత్వం శాశ్వతం కాదని ఆవిషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వారు హితవు పలికారు. పాలకులు స్పందించి సంగం బ్యారేజికి మేకపాటి గౌతంరెడ్డి బ్యారేజిగా పేరును ఉంచాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. మొదటి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి, కంతాబత్తినరఘునాదరెడ్డి, ముడి మల్లికార్జునరెడ్డి, పెరమన మదుసూదన్‌రెడ్డి, ముడి మల్లికార్జునరెడ్డి, ఎం దేవసహాయం ,ఆత్మకూరు నియోజకర్గంలోని అన్ని మండలాల నాయకులు పాల్గోన్నారు.

## పోస్టల్ సేవలపై అవగాహన పెంపొందించుకోవాలి



**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** పోస్టల్ సేవలపై అవగాహన పెంపొం దించుకోవాలని, పోస్టల్‌లో ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసు కోవాలని వెంగళరావునగర్ సబ్‌పోస్ట్ మాస్టర్ ఆర్.వి.విజయలక్ష్మి తెలిపారు. కావలి వెంగళరావునగర్ పోస్టాఫీసు ఆవరణలో బుధవారం పోస్టల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ పోస్టాఫీసులో పోస్టల్ రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ బ్యాంక్, నెలవారి ఆదాయం స్కీమ్, జాతీయ సేవింగ్స్ సర్టిఫికేట్, పోస్టల్ లైఫ్ ఇన్సూ రెన్స్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌పోస్ట్ మాస్టర్ ఆర్.వి. విజయలక్ష్మి తెలిపారు. ఈ అవకాశాన్ని వెంగళరావునగర్, ఇందిరానగర్, తుఫాన్‌నగర్, ఇందిరమ్మ కాలనీ, బాలకృష్ణారెడ్డినగర్, బుడమగుంట కాలనీ ప్రజలతో పాటు ప్రజలు కూడా వెంగళరావునగర్ పోస్టల్ కార్యాలయాన్ని ఉపయోగించుకోవాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు.

## ఆత్మకూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం నేడే

**ఆత్మకూరు, సెప్టెంబర్18ప్రభాతవార్త:** 5రూపాయలకే అందరికి కడుపునిండా భోజనం, అల్పాహారం అందించే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహత్తర కార్యక్రమం అన్న క్యాంటీన్ గురువారం ఆత్మకూరు లో ప్రారంభిస్తామని రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 100క్యాంటీన్‌లు నిర్వహిస్తున్నారని, 19న మరో 75 క్యాంటీన్‌లు అందుబాటులోకి వస్తాయని ఆనం తెలిపారు.

## మంచి ఆరోగ్యానికి మంచి పౌష్టికాహారం ఎంతో అవసరం



**జోరేపల్లి(రావూరు), సెప్టంబరు18ప్రభాతవార్త :** మంచి ఆరోగ్యానికి మంచి పౌష్టికాహారం ఎంతో అవసరమని రావూరు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ ధనమ్మ తెలిపారు. మండలంలోని జోరేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గోని గర్భవతులకు, బాలింతలకు, పిల్లల తల్లులకు పౌష్టికాహారం వల్ల కలిగే లాభాలను, పౌష్టికాహర లోపం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పోందవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు మంచి పౌషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నట్లుప్రతి ఒక్కరు ఈ పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలుమహిత, గాయత్రీ, రమణమ్మ, ప్రమీలా తదితరులున్నారు.

## చిన్ననాగంపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు



**సీతారామపురం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని చిన్ననాగంపల్లి అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త గ్రేస్‌వైలెట్ మాట్లాడుతు అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేసే పాలు, గుడ్లు, ఖర్జూరం, చిక్కిలు వంటివి తీసుకోవడం ద్వారాగర్భిణిలు బాలింతలు రక్తహీనతను అధిగమిం చవచ్చునని తెలిపారు. ప్రతి తల్లి, గర్భవతి పౌష్టికాహారం తీసుకో వాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని చెప్పారు. ఎఎన్ఎం సుభాషిణి, ఆశావర్కర్లు దుగ్గమ్మ ,గర్భవతులు పాల్గో న్నారు.

## మండలస్థాయి ఎస్‌జిఎఫ్ గేమ్స్ ప్రారంభం



**మర్రిపాడు, సెప్టెంబర్18ప్రభాతవార్త:** మండల స్థాయి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలు మర్రిపాడు ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -2 ధన లక్ష్మి మాట్లాడుతూ క్రీడలు మానసిక , శారీరక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. మండల స్థాయి క్రీడలు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన సాహో ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జరిగిన పోటీల్లో జూనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో మర్రిపాడు ఉన్నతపాఠశలా జట్టు, సీనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో నందవరం మోడల్‌స్కూల్ జట్టు, జూనియర్ కబడ్డీ బాలుర, బాలికల విభాగంలో మర్రిపాడు ఉన్నతపాఠశాల జట్టు, సీనియర్ కబడ్డీలో బాలుర విభాగంలో నందవరం మోడల్ స్కూల్ జట్టు, ఖోఖో పోటీల్లో జూనియర్ బాలుర, బాలికల విభాగంలో పోలిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాల జట్టు విజయం సాధించాయి. ఈకార్యక్రమంలో మర్రిపాడు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, రాజేంద్రకుమార్, మర్రిపాడు ఉన్నత పాఠశాల యాజామన్య కమిటీ చైర్మెన్ రమణయ్య, వైస్‌చైర్మెన్ సౌమ్య, ఫిజికల్ ఎడ్యుకేష్ ఉపాధ్యాయులు హరనాథ్, బాబు, అఫ్రోజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇసుజు నూతన డి-మ్యాక్స్ 1.7 క్యాబ్ చాసిస్ ఎస్‌టిడి వేరియంట్

**నెల్లూరు, సెప్టెంబరు18 ప్రభాతవార్త–విద్య :** అత్యంత ప్రజా దరణ పొందిన తమ సంస్థ నుండి వినియోగదారుల సూచలన మేరకు అనేక మార్పులను చేసి మరింత ధృడంగా చేసి తమ ఇసుజు డి-మార్క్స్ 1.7 క్యాబ్ చాసిస్ ఎస్‌టిడి వేరియంట్‌ను విడుదల చేయటం జరిగిందని ఇసుజు మెటార్స్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో పేర్కొన్నారు. బుధవారం స్ధానిక షోరూంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తమ వినియోదారులు ఎంచుకునే వివిధ రకాల వ్యాపార అవసరాల కోసం సమగ్ర శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దేశంలో రవానా అవసరాలు నేపద్యంలో ఆదునిక వినియోగదారులు అన్నీ విధాలా వినియోగించే వాహనాల కోనుగోలుకు ఆశక్తి కనపరుస్తున్నారన్నారు. వీరి ఆలోచనలకు అనుగుణంగా డి-మ్యాక్స్ 1.7 వేరియంట్‌ను ప్రవేశ పెట్టామన్నారు. ఇతి ప్రతి వ్యతిరేకతలను అనుకూలంగా మలుచుకోవటంలో తోడ్పడుతుందన్నారు. ఆలాగే వినియోగదారుల అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. దీని ధర రూ.999990గా ఉంటుందన్నారు. ప్రాంతాన్ని బట్టి, మెడల్స్‌ను బట్టి వీటి ధర మారుతుందనితెలిపారు. వినియోగదారులు తమ వాహనాల శ్రేణి కోసం సమీపంలోని తమ డీలర్స్‌ను లేదా 18004199188 నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో స్కూల్‌కాంప్లెక్స్ సమావేశం



**మర్రిపాడు, సెప్టెంబర్18ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఒ ధనలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో అనుసరించాల్సిన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకునేందుకు ఈస మావేశాలు ఉపయోగపడ తాయన్నారు. ఈ సమావేశంలో మర్రిపాడు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు పార్లపల్లి సుధాకర్‌రావ్, రొట్టె వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుండి కలువాయిలో మండలస్థాయి క్రీడా పోటీలు



కలువాయి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలో బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ లోని గ్రౌండ్ నందు ఎస్‌జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆద్వర్యంలో ఈనెల 19,20,21 న మండల స్థాయి క్రీడల పోటీలు జరగనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీ బుధవారం తెలిపారు. 19న అథ్లెటిక్స్ ,20 ఖోఖో కబడి ,వాలిబాల్, 21 న యోగా చెస్ జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 14 సంవత్సరాలు కలిగిన యువకులు ఈ క్రీడలకు అర్హులని అదే విధంగా ఆసక్తి గల క్రీడాకారులు స్కూల్ అహెండెన్స్ యాప్ నందు స్కూల్ గేమ్స్ ప్లేయర్ రిజిష్టేషన్ నందు రిజిష్టరు చేసుకోవాలని కోరారు. ఈక్రీడా కార్యక్రమాలు మండల విద్యాశాఖాధికారులు రేణుక, శేషగిరిరావులు పర్యవేక్షించనున్నట్లు వారు తెలిపారు. వివరాలకోసం కలువాయి ,దాదూరు క్రీడా ఉపాధ్యాయులు 9949265047, 9849091356లను సంప్రదించాలని కోరారు. ఇందులో ఎంపికైన క్రీడాకరులు నియోజకవర్గ స్ధాయిలో పాల్గోన వలసి వస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



బుచ్చి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో స్వచ్ఛతాహిసేవలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలలు, పాఠశాలలు ముందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అక్టోబర్ 18 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. చివరిగా వివిధ రంగాల్లో సమాజహిత సేవా తత్పరులను సన్మాన కార్యక్రమాలతో ముగియనున్నట్లు తెలిపారు. అలాగే ఈకార్యక్రమంలో భాగంగా సిఐ శ్రీనివాసులరెడ్డి తో కలిసి ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్టు యూనియన్ సభ్యులు ఉపాధ్యాక్షులు డివి వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె మహ్మద్‌రఫీ కూడా పాల్గోని మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ సిబ్బంది తదితరులున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటే కార్యక్రమాలు




**దగదర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** దగదర్తి మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, మండల ఎడ్యుకేషన్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో బుధవారం స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో సి.హెచ్. శ్రీదేవి, తహశీల్దార్, విస్తరణాధికారి జి.గోపి శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక దొరకక నిలిచిపోతున్న గృహ నిర్మాణాలు



**దగదర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** దగదర్తి మండలంలో గృహాలు నిర్మించుకునే వాళ్లకు ఇసుక దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం తెచ్చినా ప్రజలకు అందుబాటులో ఇంకా రాలేదు.గృహ నిర్మాణాలు ఆగిపోయిన వారు వుండే దానికి వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అవస్థలు పడుతున్నారు. దీంతో వారి కుటుంబాలు నానా యాతనలు పడుతున్నారు. పూట గడవడం కూడా కష్టతరంగా మారిందని భవన నిర్మాణ కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అందుబాటులో వచ్చేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## రావినూతల కోటేశ్వరరావుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి రూరల్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయతీ బైనేటివారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రావినూతల కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి కోటేశ్వరరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా నరేష్



**విడవలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** విడవలూరు ఎస్ఐ సాయి ప్రసాద్ ఆత్మకూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరు ట్రాఫిక్‌లో పనిచేస్తు పి. నరేష్‌ను సాధారణ బదిలీల్లో భాగంగా విడవలూరు నూతర ఎస్ఐగా జిల్లా ఎస్పి నియామకం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌ను సన్మానించిన టిడిపి నేతలు



**విడవలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్‌గా పి. నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల టిడిపి నేతలు ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘన సన్మానం చేశారు. నాయకులు మాట్లాడుతూ విడవలూరు ఎస్ఐగా రావడం ఎంత సంతోషమని హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెముకుల చైతన్య, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, దూది విజయ రాఘవన్, తాత బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, జడ్పి హైస్కూల్ చైర్మన్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మురికి కుంపలో ముదివర్తి



**విడవలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి పంచాయితీలో కాలనీలు చెత్తాచెదారంతో నిండి మురికి కుప్పల దర్శనమిస్తున్నాయి. నూతన ప్రభుత్వం స్వచ్ఛతాహి పథకం ప్రవేశపెట్టి అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆలోచనలతో ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రిలు తెలియజేస్తుంటే పంచాయితీ పరిపాలకులు, అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వైఖరిని చూపుతున్నారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపిడివోను వివరణ కోరగా పంచాయితీ కార్యదర్శికి తెలియజేసి చెత్తాచెదారం, మురికిని తొలగించడం జరుగుతుందని ఎంపిడివో శ్రీనివాస రావు తెలియజేశారు.

## మహానుభావుడు వావిలాల గోపాలకృష్ణయ్య



**జలదంకి, సెప్టంబర్18, ప్రభాతవార్తః** వ్యక్తిలోను, వ్యక్తిత్వంలోను ఎంతో స్వశ్చత, నీతి, నిజాయతి కలిగిన మహానుబావుడు వావిలాల గోపాలకృష్ణయ్యని వ్యవసాయాదికారిణి శైలజ కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, రాజకీయనేత ప్రముఖ గాంధేయవాది వావిలాల 118వ జయంతి వేడుకలు బుధవారం స్థానిక గ్రందాలయంలో ఘనంగ నిర్వహించారు. ఈసందర్బంగ ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతు అద్భుత ఆదర్శ కోణాలు కలిగిన ఆదర్శప్రాయుడు గోపాల కృష్ణయ్య గూర్చి ప్రతి తెలుగువాడు తెలుసుకొని వుండాలని అన్నారు. ఆయన కున్నదల్లా ప్రజా జీవితమేనని జాతి, సమాజం, ప్రజలు, రాష్ట్రంకోసం ఆయన పాటుపడ్డారని వివరించారు. ఆదర్శ బ్రహ్మచారిగ వున్న వావిలాల జీవితమంత ఉద్యమాలజీవితమేనని కీర్తించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయనో అద్భు తమని అన్నారు. లోక్ అదాతల్ సభ్యుడు ఎం మాలకొండారెడ్డి మాట్లాడుతు నిజాయతి, నరాడంబరత నిస్వా ర్థం కలగలిపిన మహోన్నత రాజకీయవేత్త వావిలాలని వావిలాలని శ్లాఘించారు. జాతి సేవకే జీవితాన్ని అంకితం చేసిన ఆంధ్రప్రజా హృదయజ్వాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రందాలయాది కారిణి విజయ లక్ష్మి, హ్యాపిసేవాసంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీభాష. కొండాపురం మండల గ్రందాలయాదికారి కొండయ్య చదువరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంశాల్లో విద్యార్థులకు బోధన సాగాలి



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎంతసేపటికి మూసదోరనిలో కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన అంశాల్లో విద్యార్థులకు బోధన సాగాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇనమడుగు ఉన్నత పాఠశాల సమావేశ మందిరాల్లో కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని ఉన్నత పాఠశాలల్లో ట్యాబ్‌లు, టీవీలు ఏర్పాటు చేసి ఉన్నాయని, వాటి ద్వారా కూడా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## శ్రీపురంధరపురంలో లో పౌష్టికాహార మాసోత్సవాలు



**బుచ్చి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని శ్రీపురంధపురం అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమం సూపర్ వైజర్ శంకుతల నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు తల్లులకు, గర్బవతులకు పలు సూచనలు ఇచ్చారు. రక్త హీనత లేకుండా గర్బవతులు పౌష్టిహారం తీసుకోవాలని సూ చించారు. ప్రభుత్వం బాలామృతం అందజేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క గర్బవతి ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించు కోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ జి.ఎల్ విజ యలక్ష్మి, మహిళా పోలీసు షేక్. అమిషా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ. నారాయణమ్మ, సిహెచ్. విజయలక్ష్మి , ఎ.వి రమణమ్మ, సిహెచ్ .సునీత, డి శివపార్వతీ, తల్లులు, గర్బవతులు పాల్గోన్నారు.

## ప్రాణవాయువును ఇచ్చే చెట్లను పెంచడం మన బాధ్యత : డిటిసి



ఆత్మకూరు, సెప్టెంబర్18ప్రభాతవార్త: మనకు ప్రాణవా యువునిచ్చే చెట్లను పెంచడం మన బాధ్యత అని టిడిసి బి.చందర్ పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులోని మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా డిప్యూటీ రవాణా కమీషనర్ బి.చందర్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా చెట్లను ప్రతి ఒక్కరూ నాటాలన్నారు. ఈకార్యక్రమంలో నెల్లూరుజిల్లా స్క్వాడ్ ఇన్స్ పెక్టర్ సి.హెచ్.రాంబాబు, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ రాములు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నత పాఠశాలల ప్రాంగణాలు, ప్రభుత్వానికి సంబంధించి ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని డ్వామా కార్యాలయంలో బుధవారం ఆయన డ్వామా ఏపీవో సుబ్బారావుతో మొక్కల పెంపకం, తదితర విషయాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల ప్రాంగణాలు, ఖాళీ స్థలాల్లో పండ్ల తోటల పెంపకం, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో నీడ నిచ్చే చెట్లు వేసేలా ప్రణాళికలు యుద్ధప్రాతిపదికన రూపొందించాలన్నారు. దీనిని సంబంధించి ఏయే ప్రాంతాల్లో ఎన్ని మొక్కలు కావాలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆయన ఏపీవోకు సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి




**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** వాతావరణంలో సమతుల్యత పూర్తిగా దెబ్బతింటుందని, దీని వలన సకాలంలో ఆశించిన మేర వర్షాలు పడడం లేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని మొక్కల పెంపకం అనేది ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ వై. విజయ అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ కార్యాలయ ప్రాంగణం తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు నటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సీనియర్ వార్డు సభ్యులు అశోక్‌కుమార్, పి. మధుసూదన్‌రావు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలని, లేనిపక్షంలో గర్భవతులకు కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందని కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని పంచాయతీరాజ్ సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు వారి వారి కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు ఎవరైనా రక్తహీనతతో బాధ పడుతుంటే వెంటనే ఆ సమాచారాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా కేంద్రం పరిసరాల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, దుర్గ, ఆయాలు , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## నేటి నుంచి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా ఎంపికలు



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు జల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 , 20వ తేదీల్లో కోవూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాల కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన ఫిజికల్ డైరెక్టర్లు పీఈటీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడా ఎంపికలో కోవూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీలు రెండు విభాగాలుగా ఉంటాయని, 1-1-2011 తర్వాత జన్మించిన వారు 14వ సంవత్సరాల విభాగంలోనూ, 1-1-2008 తర్వాత జన్మించిన వారు అండర్ 17 విభాగంలోనూ పాల్గొనవచ్చున్నారు. 19వ తేది గురువారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను, 20వ తేది శుక్రవారం యోగా షటిల్ బాడ్మింటన్, చెస్ అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలో పాల్గొనేవారు సంంబంధిత పాఠశాలలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు. ఇతర వివరాల కొరకు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్, పాటూరు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బీవీ రమణయ్యను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, డెలీలా, పీఈటీలు వెంకటసుబ్బమ్మ, సాయి, అజయ్, తదితరులు ఉన్నారు.

**SRI SAI SCHOOL OF NURSING**
Jammalapalem Village, Jaladanki Mandal,
SPSR Nellore Dt. 524 223

Go.MS.No.3/Date: 05-11-2012-AP NMC/GNT/2421/2019- Dt.17-01-2020
2024-25 సంవత్సరమునకు సంబంధించి GNM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

| కోర్సు | విద్యార్హత | మేనేజ్‌మెంట్ సీట్స్ | గవర్నమెంట్ సీట్స్ | వయస్సు |
|---|---|---|---|---|
| GNM | INTER ఎనీ గ్రూప్ | 24 | 36 | 16 సం॥ నుండి 29 సం॥ వరకు |

అర్హత గల అభ్యర్థినిలు అడ్మిషన్లు కొరకు వారి ఒరిజినల్ సర్టిఫికేటేలతో వెంటనే కార్యాలయం నందు సంప్రదించగలరు.
గమనిక : SC, ST, BC (C) విద్యార్థినులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.
మా కళాశాల నందు కోర్సు పూర్తి చేసిన వారికి హాస్పిటల్ నందు నెలకు 15,000/- రూపాయలతో ఉద్యోగ అవకాశము కల్పించబడును.
కరస్పాండెంట్ : గోసల దశరథ రామిరెడ్డి, సెల్: 9492336939, 9059643969

**KOTA REDDY SCHOOL OF NURSING**
Kalidasu Vari Street, G.S. Complex
Kandukuru, SPSR Nellore Dt. 523 105

Go.MS.No.231/Date: 05-11-2012-AP NMC/GNT/2421/2019- Dt.28-12-2018
2024-25 సంవత్సరమునకు సంబంధించి GNM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

| కోర్సు | విద్యార్హత | మేనేజ్‌మెంట్ సీట్స్ | గవర్నమెంట్ సీట్స్ | వయస్సు |
|---|---|---|---|---|
| GNM | INTER ఎనీ గ్రూప్ | 24 | 36 | 16 సం॥ నుండి 29 సం॥ వరకు |

అర్హత గల అభ్యర్థినిలు అడ్మిషన్లు కొరకు వారి ఒరిజినల్ సర్టిఫికేటేలతో వెంటనే కార్యాలయం నందు సంప్రదించగలరు.
గమనిక : SC, ST, BC (C) విద్యార్థినులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.
మా కళాశాల నందు కోర్సు పూర్తి చేసిన వారికి హాస్పిటల్ నందు నెలకు 15,000/- రూపాయలతో ఉద్యోగ అవకాశము కల్పించబడును.
కరస్పాండెంట్ : గోసల దశరథ రామిరెడ్డి, సెల్: 9492336939, 9059643969


## గండిపాలెం లో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ




**ఉదయగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** స్వచ్ఛత హై సేవ రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా గండిపాలెం లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద పంచాయతీ కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని పర్యావరణంలో పచ్చదనం పెంపొందించాలని తద్వారా కాలుష్యం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది గ్రీన్ అంబాసిడర్ లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I, K.VIJAYA ( Old Name), Resident at Pathallpalli Village, Ananthasagaram Mandal, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **KANAGALA VENKATESWARLU** ( New Name) S/o.VENKATAIAH. I further declare that both names are one and the Person.

## విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయిని విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారికి అర్థం అయ్యే విధంగా బోధనలు చేయాలని కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య తెలిపారు. కావలి మండలం రుద్రకోట జెడ్పీ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎంఇవో బండి గోవిందయ్య పాల్గొని పలు విషయాలపై చర్చించారు. విద్యార్థులు చెడు అలవాటు నుండి ఏ విధంగా దూరం కావాలి, వాటికి బానిసలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశం మీద చర్చించారు. ఉపాధ్యాయులు సమావేశాలలో తెలుసుకున్న అంశాలను బోధనల్లో ఉపయోగించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోగోలులో మొక్కలు నాటే కార్యక్రమం



**బిట్రగుంట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచా యతీలో బుధవారం ఎండివో ఎ.సుబ్బారావు ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్‌ఫేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా పర్యా వరణ సంరక్షణ కోసం మొక్కలు నాటా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పందిపాటి అనిత, పంచాయతీ కార్యదర్శి జషీర్, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ప్యాట్రిక్ తదితరులు పాల్గొన్నారు.

## గోగులపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు



**అల్లూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని పడమర గోగులపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని అంగన్వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి, సర్పంచ్ ఆట తిరుమల, అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలనుద్దేశించి వారు మాట్లాడుతూ కావలి ప్రాజెక్టు సిడిపివో సౌజన్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారమైన పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, బాలామృతం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, మల్లేశ్వరి, శివరాణి, కవిత, శారద, స్కూల్ టీచర్లు వెంకట్రావు, ధనుంజయ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన నూతన డిఎస్పీ శ్రీధర్



**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని కావలి నూతన డిఎస్పీ పి.శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన డిఎస్పీ కలిసి పూలమొక్కను అందజేశారు. కావలి డిఎస్పీగా బాగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు.

## యాచకులకు భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన దివంగత కందికట్టు కోటేశ్వరరావు 15వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన సోదరుడు కందికట్టు నారాయణ, శ్యామల దంపతులు కావలి సంయుక్త సేవా సంస్థ ద్వారా పట్టణంలోని యాచకులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కందికట్టు నారాయణ, శ్యామల దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా వారి ఇంట్లోని పెద్దల పేరుతో పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పేదల ఆకలి తీర్చినందుకు దాతలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విద్యార్దులకు ఉచిత దంతవైద్య పరీక్షలు



**నెల్లూరు,సెప్టెంబరు18 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక చింతారెడ్డిపాలెం క్రాస్‌రోడ్డులోని మెడికవర్ సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్‌లో పాఠశాలలో చదివే విద్యార్దులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలను నిర్వహించనున్నామని మెడికవర్ హాస్పిటల్ దంతవైద్యనిపుణులు డాక్టర్ కిరణ్మయి, చిన్నపిల్లల వేద్యనిపుణులు డాక్టర్ ఉదయ్‌కీర్తిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సంతపేటలోని శ్రీచైతన్య ఇంగిష్ మీడియం పాఠశాలలో విద్యార్దులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం మాట్లాడుతు మొత్తం 100మంది విద్యార్దులకు దంత పరీక్షలు, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించటం జరిగిందన్నారు. దంతాల సంరక్షణకు ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి, దంతాల శుభ్రత, ఇతర ఆరోగ్య అంశాలపై విద్యార్దులకు తెలియజేయటం జరిగిందన్నారు. నేటి బాలలు రేపటి పౌరులని,వారి ఆరోగ్యం కోసం తమ మెడికవర్ యాజమాన్యం దృష్టి సారించిందన్నారు. సామాజిక బాధ్యతలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. దంతాలకు సంబందించి ఎటువంటి సమస్యలు ఉన్నా విద్యార్దులు, వారి తల్లిదండ్రులు తమ హాస్పిటల్‌కు వస్తే ఉచిత సదుపాయాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.సురేష్, డీన్ గణేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ వైష్ణవి, ప్రీప్రైమరి ఇన్‌చార్జ్ అరుణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

**కోవూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** కోవూరు మండలం పాటూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠ శాల క్రీడా మైదానంలో బుదవారం షూటింగ్ బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమాన్ని అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి భీమతాటి వెంకటరమ ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికకు వచ్చిన బాలిబాలికల క్రీడాకారుల ప్రతిభను కనబరచిన క్రీడాకారులను జిల్లా జట్లతో ఎంపికచేశారు. మాట్లాడుతు ఇక్కడ ఎంపికైన క్రీడాకారుల జట్లు అక్టోబర్ నెల 6,7 తేదిలలో కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి షూ టిం గ్ బాల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు.ఎంపికైన నెల్లూరు జిల్లా బాల బాలి కల జట్లను పాఠశాలప్రధా నోపాధ్యాయులు వెంకటేశ్వ ర్లునాయుడు విద్యాక మీటి చైర్మన్ వెంకటేశ్వర్లు అభినందించారు.స్థానిక టిడిపి నాయకులు ఆదాల శివారెడ్డి, రవీంద్రరెడ్డి ,పిడిలు ఇంతా శ్రీదర్‌రెడ్డి,భరత్,టి.విసురేష్, చెన్నారాయు డు,స్పందన,ప్రవీణ్, తదితరులు న్నారు.



## మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 20వ డివిజన్ కావేరి నగర్ హనుమాన్ జంక్షన్ ప్రాంతంతో పాటు 13వ డివిజన్ జగదీష్ నగర మున్సిపల్ పార్కు ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు.నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ హాజరై ఏక్ పేడ్ మాకే నామ్ అనే అంశం పై రూపొందించిన అవగాహన కార్యక్రమం విశిష్టతను,నగర వ్యాప్తంగా మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని,హరిత విప్లవంలో భాగం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ మహేష్ బాబు,వుచ్చి భువనేశ్వరి ప్రసాద్, ప్రజాప్రతినిధులు,నగరపాలక సంస్థ అధికారులు సంపత్ కుమార్,సంజయ్,చైతన్య,ప్రదీప్ కుమార్,సురేష్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నగర మార్కెట్‌లోకి విడుదలైన మహీంద్రా “తార్ రాక్స్” వాహనం



**నెల్లూరు,సెప్టెంబరు18 ప్రభాతవార్త-విద్య** మహీంద్రా అండ్ మహీంద్రా నూతన ఉత్పాదన తార్‌రాక్స్ వాహనాన్ని బుధవారం నగర మార్కెట్‌లోకి విడుదల చేశారు. నగరంలోని స్థానిక అయ్యప్పగుడి సెంటర్‌లోని మహీంద్రా కార్స్‌షోరూం (బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్)లోఈ వాహన ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా షోరూం సీఈఓ అనుమకొండ నరేంద్రనాథ్, మేనేజింగ్ పాట్నర్ యడ్లపల్లి శ్రీనివాసరావ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వాహనాన్ని లాంచనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర నాథ్ మాట్లాడుతు ఇప్పటి వరకు ఉన్న తార్ వాహనం మూడు డోర్స్‌తో ఆఫ్‌రోడ్ కింగ్‌గా మన్ననలు అందుకుందన్నారు. దీనికి కొనసాగింపుగా తమ సంస్థ నూతనంగా ఐదు డోర్స్ కలిగిన తార్‌రాక్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనం టూవీల్‌డ్రైవ్, ఫోర్‌వీల్‌డ్రైవ్ లతో పెట్రోల్, డీజిల్ వేటియండ్‌లలో అందుబాటులో ఉందన్నారు. నాలుగు రంగుల్లో లభించే ఈ వాహనం ప్రారంభ ధర 12.99 లక్షనుండి మెడల్స్‌ను బట్టి 18.99లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత పొడవన సన్‌రూఫ్, అడాస్ లెవెల్2,హార్మన్ కార్బన్ మ్యూజిక్ సిష్టం, 360 డిగ్రీల కెమెరా సదుపాయం, 80కుపైగా నూతన ఫీచర్స్ ఈ వాహనం ప్రత్యేకతలన్నారు. నమ్మకమైన సర్వీసులను అందించటం తమ ప్రత్యేకతల అని పేర్కొన్నారు. వినియోగదారులు అందరూ నతూన వాహనాన్ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షోరూం సేల్స్ మేనేజర్స్ మధు, జయరాజ్, అనంతశివ, ఆడిటర్ వడ్లమూడి ముని వెంటక సతీష్,అన్నీ బ్యాంక్స్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ముదివర్తి సొసైటీని అభివృద్ధి పరుస్తాం.. సిఈవో





**విడవలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త** మండలం ముదివర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ కార్యక్రమం సిఈవో సోమవరపు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి కోటేశ్వరి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలు రైతులకు అందించడం జరుగుతుంది. ప్రతి ఒక్క రైతు పంటలకు సంబంధించి కార్యాలయం నుండి సహాయం పొందుతూ తిరిగి చెల్లించే సహకారాలకు తోడ్పడాలన్నారు. అప్పుడే సొసైటీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంతవరకు చేస్తే ఈ ప్రభుత్వం ఇంకా వేగవంతంగా రైతుల పట్ల సహకారంతో ముందుకు పోతుందన్నారు. ముదివర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంకా అభివృద్ధి చెందే విధంగా కార్యాలయంలో లాకర్లు, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రైతులకుకు వివరించి తెలియజేశారు. అనంతరం స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక అధికారిని కోటేశ్వరి చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ సహకార బ్యాంక్ మేనేజర్ డివి రాఘవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాయీల స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన బివిఎస్ విద్యార్థిని

### -క్రీడల్లో ఖ్యాతిని చాటాలని అభినందించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట బివిఎస్ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థిని తుమ్మల పూజిత ఇటీవల భూటాన్ దేశంలో జరిగిన అంతర్జాతీయ ఆట్యా-పాట్య ఛాంపియన్ షిప్ 2023-24 క్రీడల్లో బంగారు పతకం సాధించింది.ఆ సందర్భాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ విద్యార్థిని ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయములో ఘనంగా సత్కరించారు.కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల పిఈటీ అజయ్ మాట్లాడుతూ విద్యార్థిని పూజిత,ఖోఖో,అథ్లెటిక్స్,సాఫ్ట బాల్,ఆట్యా-నాట్యా క్రీడల్లో జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిం చిందని,ఇప్పటివరకు 5 జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొని విజేతగా నిలిచిందని తెలిపారు.2 సార్లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో నెల్లూరు జిల్లా జట్టు రజతం,కాంస్యం పతకాలు గెలవడంలో ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు.ఇటీవల ఆగష్టు 29వ తేదీన జాతీయ స్థాయి క్రీడా దానోత్సవం సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ వారు ఎంపిక చేయబడిన ది బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఇన్ స్పోర్ట్స్ అవార్డు 2024 న బివిఎస్ బాలికల మున్సిపాల్ హై స్కూల్ సాధించడంలో విద్యార్థిని పూజిత ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు.ఇటీవల పాండిచ్చేరి రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి ఆట్యా-పాట్యా పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు తరుపున అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో భూటాన్ దేశం లో సెప్టెంబర్ 12వ తేదీన జరిగిన 8వ సౌత్ ఆసియన్ ఆత్యా-పాట్యా ఛాంపియన్ షిప్-2024 భారత బాలికల జట్టులో స్థానం సాధించిన పూజిత బంగారు పతకాన్ని కైవసం చేసుకుందని పిఈటీ అజయ్ ప్రశంసించారు.మొట్టమొదట సారి ఈ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుఫున పాల్గొన్న మొదటి క్రీడాకారిణిగా,అందులోనూ మన నెల్లూరు నగరం,మున్సిపల్ పాఠశాల విద్యార్థిని కావడం అభినందనీయం అని కమిషనర్ కొనియాడారు.

## విశ్వోత్సవ్ 2కే24 క్రీడా పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలి విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 13,14 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు విశ్వోత్సవ్ 2కే24లో కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను చాటారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వోత్సవ్ 2కే24 క్రీడా పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు వాలీబాల్ క్రీడల్లో విన్నర్‌గానూ, త్రోబాల్‌లో రన్నరప్‌గా నిలిచారన్నారు. అదేవిధంగా చెస్ పురుషుల విభాగంలో ఫైనల్ ఇయర్ ఈఈఈ విద్యార్థి శివశంకర్, చెస్ మహిళా విభాగంలో ద్వితీయ సంవత్సరం సీఎస్‌ఈ విద్యార్థిని రాఘవర్షిణి రన్నరప్‌గా నిలిచారన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా సామాజిక సేవ, క్రీడాపోటీల్లో ప్రత్యే తర్ఫీదు ఇస్తున్నామన్నారు. కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే వారి మేదస్సు మరింత పదును పడుతుందన్నారు. విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు తరచుగా క్రీడా పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవడం సర్వసాధారణమని, ఇది సాంకేతిక విద్యాబోధనతో పాటు క్రీడలకు తమ కళాశాలలో ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

## రీసర్వే కార్యక్రమాన్ని సక్రమంగా పూర్తిచేయాలి



**వింజమూరు,సెప్టెంబర్18ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో జరుగుతున్న భూ ముల రీ వెరిఫికేషన్ సర్వే సక్రమంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. బుధవారం వింజమూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. మండలంలో 2928 మంది రైతులకు సంబంధించి 9474 ఎకరాలు అసైన్‌మెంట్, చుక్కల భూములు , ఈనామ్ భూములు, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించిన రికార్డులను మరో సారి పరిశీలించి ఎలాంటి అవకతవకలు లేకుండా నివేదికలను పంపాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్, తహసిల్దార్ హమీద్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సబ్‌రిజిస్ట్రార్ సయ్యద్ మహబూబ్‌బాషా, ఆర్ఐ శిరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమీషనర్‌గా విధుల్లో చేరిన గంగాప్రసాద్




**ఆత్మకూరు, సెప్టెంబర్18ప్రభాతవార్త:** బదిలీల్లో భాగంగా సూళ్ళూరుపేట మున్సిపాల్టీ నుండి ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నియమితులైన గంగా ప్రసాద్ బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గత మున్సిపల్ కమీషనర్‌గా ఉన్న షేక్ పజుల్లుల్లా , కార్యాలయ సిబ్బంది గంగాప్రసాద్‌కు స్వాగతం పలికి సత్కరించారు.

## సర్వేలు నిర్వహించాలి



**నెల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త- వైద్యం** జ్వరం, దోమల లార్వాల నివారణకు రెండు వారాలకోసారి ఏఎన్ఎంలు, ఎంహెచ్‌ఎల్‌పీలు సర్వే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ హరికిరణ్ ఆదేశించారు. బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న నియమండొచ్చు కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యతో పాటు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ హరికిరణ్, జాన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యానికి నెలకు 2 సార్లు సమీక్ష సమావేశాలు నూరుశాతం వారు అందిస్తున్న సేవలు ఢిల్లీలో పోటీఫికేషన్ 100 శాతం చేసేలా సదరు విషయాలు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసేలా చర్చలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెంచలయ్య మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నివారణ, సర్వే, లార్వాల నివారణ క్షయ, మాతా శిశు సంరక్షణ సేవలు, కుష్టు వ్యాధుల నియంత్రణ, మాతా శిశు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఐహెచ్‌ఐపీ నిర్వహణ, యుపీహెచ్‌సీల పనితీరు, సికిల్ సెల్ ఎనీమియా హెడ్‌డీఎస్ నిధుల వినియోగం గురించి వివరించారు. కుటుంబ సంక్షేమ శాఖ హరికిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో సాధించిన ప్రగతిని సమీక్షించి అన్ని కార్యక్రమాల్లో చెప్పుకోదగిన పురోగతిని సాధించినందుకు ముఖ్యంగా (హెచ్‌ఐవీలో ఇప్పటి వరకు 767 రిపోర్టింగ్ యూనిట్స్ ఒక్క రిపోర్టింగ్ యూనిట్లలో కూడా నిల్ డేటా కొట్టనందుకు డాక్టర్ మల్లి పెంచలయ్యని ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కమీషనర్ మాట్లాడుతూ అక్టోబర్ నెల నుంచి 10 నెలల పాటు చైల్డ్ పాల్ స్క్రీనింగ్ కాంప్రెహెన్ అమలు జరుపబోతున్నట్లు, అందుకు అనుగుణంగా అందరూ కార్యచరణ ప్రకారాకలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డాక్టర్ షేక్ ఖాదర్ వలి, ఏ.ఉమామహేశ్వరి, డాక్టర్ పీఎల్ దయాకర్ నోడల్ ఎన్ఐవీ, పీఓఎంసీడీ, ఎన్‌సీడీ, కనకరత్నం, మంజుల, నాగార్జునరావు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ప్రతి ఒక్కరికి కల్పించాలి



**సైదాపురం, సెప్టెంబర్ 18, ప్రభా తవార్త** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంజీఎ న్‌ఆర్‌ఈజీఎ స్‌కు సంబంధించి ఫీల్డ్ అసిస్టెట్లకు, సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. 90రోజుల హౌసింగ్ పనులు హార్టికల్చర్ పనులకు ప్రయార్టీ ఇవ్వాలని, అదే విధంగా చేపట్టిన పనులను నిబద్ధతతో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఇసుక డంపింగ్ షురూ..



**కోవూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పంచధార కర్మాగారం ప్రాంగణంలో ఇసుకను ఇక్కడి నుంచి వాహనాలకు తరలించేందుకు డంపింగ్ సిద్ధం చేశారు. ఇప్పటివరకు 1250 ట్రాక్టర్లకు సంబంధించిన ఇసుకను ఈ ప్రాంతంలో డంపింగ్ చేసినట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రాంగణంలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. సోమ, మంగళవారాల్లో ఈ డంపింగ్ యార్డును కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిలు పరిశీలించారు. జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వస్తే ఆన్‌లైన్‌లో ఇసుక అమ్మకాలను ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు భూగర్భ గనుల శాఖ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## వవ్వేరు సొసైటీలో మొక్కలు నాటిన డిసిఓ



**బుచ్చి సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని వవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్‌లో స్వభావ స్వచ్ఛత,సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా డిసిఓ బి.గురప్ప మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సహకార సంఘాల కమీషన ర్,గుంటూరు రిజిష్టార్, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో 78 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలందు “ స్వచ్ఛత హిసేవ “ కార్యక్రమం కింద విరివిగా మొక్కలు నాటాలని జిల్లా సహకార శాఖాధికారి బి.గురప్ప సహకార శాఖ సిబ్బందికి సూచించారు. 16వతేది నుండి “ స్వచ్ఛత మీసేవ “ పక్షం కార్యక్రమం పారిశుద్ధ్యం, వ్యర్ధ పదార్ధాల తొల గింపు ,ర్యాలీలు, మొక్కలు నాటే కార్యక్ర మం అన్ని సహకార సంఘాలలో నిర్వహిస్తున్నట్లు తెలి పారు. “ స్వభావ స్వచ్ఛత,సంస్కార స్వచ్ఛత “ అను నినాదంతో 15 రోజుల జిల్లాలో అన్ని సహకార సంఘాలు స్వచ్ఛత పరిరక్షణ,కాలుష్య నియంత్రణ వంటి కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు వివరిం చారు. సహకార సూత్రం, సామాజిక శ్రేయస్సు,బాద్యత కింద పై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. వవ్వేరు సహకార వ్యవసాయ పరపతి సంఘం పర్సన్ ఇన్‌చార్జి కె.సుబ్రమణ్యం, సబ్ డివిజనల్ సహకార అధికారిణి కె.సుభాషిణి, సం ఘం సిఒఓ శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం సహకార గ్రామీణ వ్యవసాయ సంఘాల సిఇఒ సురేష్‌రెడ్డి సంఘ్ సభ్యులు,సిబ్బంది పాల్గోన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం



**కావలి రూరల్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేప ట్టిన స్వచ్ఛతహి సేవా 2024 కా ర్యక్ర మాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, నెల్లూరు జిల్లా నెహ్రూ యువకేంద్రం కోఆరి్డనేటర్ ఆదేశాలతో బుధవారం కావలి ముసు నూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలో మొక్క లునాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యా య రాలు సం ధ్యారాణి, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్య లు ప్రియదర్శిని మహిళా మండల అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బి,రహీం ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహ్మద్ అలీం, వి.సేవా ఫౌండేషన్ చైర్మన్ వినయ్‌కుమార్,గుడ్‌మ్యాన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, సార్డ్స్ సంస్థ సభ్యులు బెలోమి, హేమ, మమత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణం గురించి వివరించారు.

## బుచ్చి ఎస్ఐ గా సంతోష్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఐగా సంతోష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సిఐ శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశా రు. సంతోష్‌రెడ్డి గతంలో ఆత్మకూరు ఎస్ఐగా పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.

## మొక్కలు నాటిన బుచ్చి తహసిల్దారు



**బుచ్చి సెప్టెంబర్ 18 ప్రభా తవార్త** బుచ్చిరెడ్డిపాళెం మం డలంలోని పెనుబల్లి గ్రామం లోని హైస్కూల్‌లో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య నేతృత్వంలో తహసిల్దారు అంబ టి వెంకటేశ్వర్లు మొక్కలు నా టారు.స్వచ్ఛతహిసేవ కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటి నట్లు ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు.మొక్కలు కేవలం మన తరానికే కాకుండా భావితరాలకు కూడా ఎంతో ఉపయోపడుతాయని భూతాపాన్ని తగ్గిస్తాయని వారు తెలిపారు.మొక్కలు నాటడంతోపాటు వాటిని పరిరక్షించాలని అన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ ఓడా పెం చలయ్య కూడామొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## అత్యాధునిక హంగులతో “మహీంద్రా వీరో”



**నెల్లూరు,సెప్టెంబరు18 ప్రభాతవార్త-విద్య** నగరంలోనిస్థానిక మహీంద్రా అండ్ మహీంద్రా షోరూం(బాలజీ ఎజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్)లో బుధవారం మహీంద్రా వీరో వాహన ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా షోరూం సిఈఓ అనుమ కొండ నరేంద్రనాథ్,మేనేజింగ్ పాట న్నర్ యడ్లపల్లి సంజయ్‌లు పాల్గొని వాహ నాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా షోరూం సిఈఓ మాట్లాడుతు గతంలో మార్కెట్‌లో ఎన్నడూ లేని విదంగా ఎక్కువ పొడవు, ఎక్కువ మైలేజీ ఇచ్చే వీరో వాహనాన్ని విడుదల చేయటం సంతోషంగా ఉందన్నారు. 80బిహెచ్‌పిపవర్ 210 టార్క్ ఈ వాణం ప్రత్యేకత అని తెలిపారు. ఈ వాహనం ప్రారంభ దర రూ.7.99 లక్షలుగాఉందన్నారు. మార్కెట్ కమర్షియల్ రంగంలో ప్రప్రదమంగా పవర్ విస్టన్, ఎయిర్‌బ్యాగ్స్, 10.25 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిష్టమ్, రివర్స్ కెమెరా సదుపాయాలు అందించటం జరిగాయన్నారు. అందరూ తమ ఈ నూతన వీరో వాహనాన్ని ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వినియోగదారులు, సంస్థ ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.